# సున్నతి పొందాలా? వద్దా?

**“సున్నతి”** అంటే "విశ్వాసం వలననైన నీతి" క్రియల ద్వారా నడిచే దానికి ముద్ర అని అర్థం (యాకోబు 2:20-26; రోమా 4:1-13,21-24; 5:1-21; హెబ్రీ.11:13-38; ప్రకటన 12:11). **“సున్నతి”** రెండు రకములు. **మొదటిది శరీర సంబంధమైన "సున్నతి"** (ఆదికాండము 17:6-14, 23-27). ఇది 2187 బి.సి లో అబ్రహాం వారితో ప్రారంభమైనది, అప్పటికి సృష్టి ప్రారంభమునుండి 2047వ సంవత్సరము. ఋజువుకై www.yhwhcalendar49.com లో Jewish History లో 54వ పేజీలో చూడండి. అబ్రహాం వారి సంతానం మరియు అన్యుని యొద్ద వెండితో కొనబడిన వారు "సున్నతి" పొందాలి – ని.కా. 12:43-49. సున్నతి పొందాక "యావె" వారి ఆజ్ఞలను మీరితే కొట్టివేయబడతారు (ద్వి. కా. 13:1-18; 17:1-13; 18:6-22; 31:16-30; సం.కా. 15:30-31; 9:13; 19:13; ని.కా. 30:33; లే.కా. 20:1-8; హెబ్రీ. 10:26-31). వెండితో కొనబడిన దాసులు, పరదేశులు "పస్కా పండుగను" చేయాలను కొంటే ముందు "సున్నతి" పొందాలి (ని.కా. 30:33; 12:42-49; సం.కా. 9:14). "ఆనాడు సున్నతి - అన్యులకు కష్టం,నేడు అపొస్తలుల బోధలు - అన్యులకు కష్టం" ఎందుకంటే దేవుని జ్ఞానం అలంకారంగా (గలతీ. 4:24), ఉపమానంగా (మత్తయి 13:10), సామెతలుగా (యోహాను 16:25), మర్మముగా (1 కొరింథి. 2:7-15), ఛాయగా (హెబ్రీ. 10:1), సాదృశ్యంగా (1 పేతురు 3:19-21) వ్రాయబడినది. ఇవన్నీ గ్రహించుటకు పరిశుద్ధాత్మ ఉండాలి (రోమా 8:9-10), లేకుంటే అభ్యంతర బండలైన వాక్యాలు ఆత్మీయంగా చంపేస్తాయి (మత్తయి 4:6-7; 1 పేతురు 2:6-8; లూకా 20:18). పరిశుద్ధాత్మ ప్రకారం నడువకపోతే వెళ్ళిపోతుంది (స.కా. 24:1-3, 16 = ప్రకటన 2:14; న్యా.ప. 16:20; 1 సమూయేలు 16:14; 1 రాజులు 22:21-24; హెబ్రీ 10:29; 1 థెస్సలో. 5:19; 2 తిమోతి 1:1-14, 2:15; 1 తిమోతి 4:11-16; 1 కొరింథీ. 14:26-40; 2:7-16; ఎఫెసీ. 4:30). చాలా మందికి అదేదో ఆత్మ ఉంది (1 తిమోతి 4:1-2; 1 యోహాను 4:1-6; 2:19; 2 యోహాను 1-11; యూదా 19). అందుకే అపొస్తలుల బోధను ఒప్పుకొనుట లేదు (3 యోహాను 9-11).

**రెండవది "ఆత్మ సంభందమైన సున్నతి"** (ద్వితీయోపదేశకాండము 10:16; రోమా 2:29). ఈ “ఆత్మ సంభందమైన సున్నతి” ని చిన్న తనమునుండే అనగా మంచి, చెడ్డలు తెల్సి నప్పటినుండి “యావె” వారి ఆజ్ఞలయందు సంతోసిస్తూ ప్రతి ఆజ్ఞను పాటించాలి (ద్వితీయోపదేసకాండము 6:7, 25). ఆత్మ సంబంధమైన సున్నతి కూడా రెండు రకములు. ***"ఆత్మ సంభందమైన సున్నతిని" చేతులతో చేయబడని సున్నతి అంటారు*** (కొలొస్సయులకు 2:11-15; 2 కొరింథీ. 5:17; రోమా 2:26-29). **(1).** ఆత్మ సంబంధమైన "సున్నతి" ఎవరికివారు చేసుకొనాలి అనగా “యావె” వారికి విధేయులై మెడ వంచి “యావె” వారి ఆజ్ఞలను సంపూర్ణముగా పాటించాలి – ద్వి. కా. 10:16; యిర్మీయా 4:4 కె.జె.వి). **(2).** ఆత్మ సంబంధమైన "సున్నతి" ఎవరికివారు పొందితే అనగా “యావె” వారిని సంపూర్ణముగా వెంబడిస్తే, అట్టివారికి "యావె" వారు ఆత్మ సంభందమైన సున్నతి చేస్తారు. అప్పుడు “యావె” వారి ఆజ్ఞలను, విధులను సంపూర్ణముగా పాటిస్తారు (లేవీయకాండము 26:40-45; రోమా 2:29. సంఖ్యాకాండము 14:24; యెహేజ్కేల్ 18:31-31; 36:25-27; ద్వితీ.కా.30:6; హెబ్రీ.12:7). "ఆత్మసంభందమైన సున్నతి పొందాక "యావె" వారి ఆజ్ఞలను మీరితే కొట్టివేయబడతారు (హెబ్రీ. 6:4-20; 12:15-17). "ఇరుకు మార్గమ నే " సంగతే మర్చిపోయారు !

**“ఆత్మ సంభందమైన సున్నతి”** అంటే "శరీరేచ్ఛలతోకూడిన పాప స్వభావమును విడచి, పరిశుద్ధాత్మ ద్వారా నూతన స్వభావము కలిగి “మెస్సియా వారి ఆత్మ” ద్వారా బయలు పరచబడిన సత్యాన్ని ఆయా దేవుని సేవకుల ద్వారా నేర్చుకొంటూ (అపొ. కా. 10:31-36; 9:10-18; యోహాను 5:34-35; 4:23-24; 35-38; 16:8, 13; తీతు 3:3-5; కొలొస్స. 2:11-15), "మెస్సియా" వారి పునరుద్ధానముకు సూచనగా అపొస్తలుల బోధలో ఆత్మ సంభందమైన పరిశుద్ధ జీవితమును జీవించుటను “ఆత్మ సంభందమైన సున్నతి” అంటారు (రోమా 6:1-13; 2 కొరింథీ. 5:17; పిలిప్పీ. 3:1-17; గలతి. 5:25). వివరముగా తెల్సుకొందాం. "మంచిచెడ్డల తెలివినిచ్చే పండును తినవద్దంటే - సాతాను చే ప్రేపించబడి తినేసించింది మన అది తల్లి, తర్వాత ఆదాము తిన్నారు". అలాగే ఎన్నడూ అపవిత్రమైనవి తినవద్దంటే - అవి యూదులకే, అన్యులకు కాదు, అన్యులు అన్ని తినవచ్చని సాతానుచే ప్రేపించబడి తినేస్తున్నారు (2 పేతురు 3:15-17; 1 తిమోతి 4:1-5; యెషయా 66:17; రోమా 3:31; 2:24-29; 11:13-23; గలతీ. 2:14; 1 తిమోతి 1:1-11; 2 కొరింథీ. 4:1-4; ఎఫెసీ. 4:1-6 మొ.వి.). కనుక ఆత్మ సంభందమైన సున్నతి పొందినవారిని, పొందనివారిని జగత్తు పునాదికి ముందు "యావె" వారు చూచియున్నారు (ఎఫెసీ. 1:1-13; యిర్మీయా 1:1-5; గలతీ. 1:15). ఆత్మ సంభందమైన సున్నతి పొందిన

వారు ఊరికి లేక మండలానికి ఒక్కరో, ఇద్దరో, ఎక్కడెక్కడో చిన్న మందగా ఉన్నారు (యిర్మీయా 3:13-16; యోహాను 8:37-47; 1:12-13; 3:19-22; 18:37-38; లూకా 1:13; 12:32; యెహే. 20:32-42; లూకా 13:23-24; మత్తయి 5:20; 7:13-14; 1 కొరింథీ. 1:26-30; 1 పేతురు 4:18; రోమా 9:27-38; 10:1-3). జగత్తు పునాదికి ముందు ఏర్పర్చబడినవారు ఇరుకు మార్గంలో నడువగలరు (మత్తయి 11:28-30). ఆది జంట విషయం చూద్దాం. "యావె" వారు ఆదాము, హవ్వలకు ముక్కుకు, చెవులకు చిల్లులు పెట్టలేదు (ఆది. కా. 1:26-27; 1 కొరింథీ. 11:7). ఈనాడు ప్రతీ చర్చ్ లో సుమారు అందరూ చిల్లులు గలవారే, ఆభరణాలు ధరించిన వారే, కొంత మంది మాత్రమే చెవులకు, ముక్కుకు ఆభరణాలు ధరించని వారున్నారు.

ధర్మ శాస్త్రం ప్రకారం నిత్య దాసులకు మాత్రమే ఒక చెవికి మాత్రమే దబ్బనంతో ఒక చిల్లు పెట్టాలి, ఆ చిల్లులో ఆభరణం పెట్టరాదు. చదవండి ద్వి.కా. 15:12-18. కనుక చిల్లులు పెట్టుకునేవారు, ఆభరణాలు ధరించేవారు, ఆత్మ సున్నతి పొందిన వారుకారు (యోహాను 8:37-47; పిలిప్పీ. 3:12-19; 2 తిమోతి 4:1-5). "యావె" వారు పై రూపం చూడరు (ద్వి.కా. 10:17;1 సమూయేలు 16:7; గలతి. 2:6). అనేవారికి గెడ్డం పెంచకపోయినా (లే.కా. 19:27), పచ్చబొట్లు, టాటూ వేసుకొన్న (లే.కా. 19:27-28), ఎక్కువ ఖరీదైన వస్త్రులు ధరించినా (1 తిమోతి 2:9-10;1 పేతురు 3:1-6), అన్యుల ఆచారాలు పాటించినా (లే.కా. 18:1-5; గలతీ.4:8-11; కొలొస్స. 2:8, 20-22), అవివేకం ఉన్న (మార్కు 7:21-23), దేవుని రాజ్యం పొందలేరు (1 కొరింథీ. 6:9-11 = యాకోబు 2:10; 1 యోహాను 3:1-4; 3:10; 2:11; 4:5-21) అనే ఆజ్ఞలు కనిపించుటలేదు. మార్కు 7:21-23 ను గ్రహించడానికి పరిశుద్ధాత్మ ఉన్నదా?

**జరిగిన సంఘటన:** మొదటి సంఘ కాలం ముగియుచుండగా (సి.ఇ 33 నుండి 41 వరకు) అన్యుల లో నుండి "సున్నతి" పొందని నీతిమంతుడైన కొర్నేలీ మరియు అతని యొద్ధ ఉన్న నీతిమంతులంతా కేఫా వారి ప్రసంగంలో ఆత్మ పొందినందున అనగా "ఆత్మ బాప్తిస్మము" పొందినందున (అపొ.కా. 11:15-18), వెంటనే ముంచుడు బాప్తిస్మము పొంది రక్షించబడినారు (అపొ.కా. 10:44-48; 15:11-29 KJV). అప్పటి నుండి అన్యులలోనుండి "నీతిమంతులైనవారికి" అనగా మారుమనస్సు పొందిన వారికి "సున్నతి" చేయకుండా బాప్తిస్మము ఇచ్చుట ప్రారంభమైనది (అపొస్తలుల కార్యములు 11:1-18; 15:1-29; 16:27-34; 17:10-12; 18:10; గలతీయులకు 2:1-10). ఐతే అబ్రాహాము వారి సంతానముకు మాత్రం ఆదికాండము 17:1-27 ప్రకారం "సున్నతి" చేయుట తప్పనిసరైనది (అపొస్తలుల కార్యములు 16:1-4).

అందుకే తిమోతి కి సున్నతి చేయించారు (అపొస్తలుల కార్యములు 16:1-4), అన్యుడైన తీతుకు సున్నతి చేయలేదు (గలతీయులకు 2:1-4). కాబట్టి ఎవరు సున్నతి పొందాలి? ఎవరు సున్నతి పొందరాదు? అను చేదైన వేరు ఇప్పుడు సాతాను ద్వారా మొలిస్తే (దుర్బోధ అనే దురద వస్తే = హెబ్రీ. 12:14-17) ఏమి చేయాలి? క్రొత్త నిబంధన లోని మూలం (గలతీ. 5:1-12) ప్రకారం అన్యులు సున్నతి పొందరాదు. పాత నిబంధన లోని మూలం ప్రకారం అబ్రహాం వారి సంతానమంతా అనగా 12 గోత్రాలవారంతా బలులు మొ.వి తప్ప ధర్మశాస్త్రమంతా పాటించాలి అనగా సున్నతి పొందాలి మొ.వి (అపో.కా. 16:1-3; గలతీ. 5:3; రోమా 3:31; ఆదికాండము 17:6-14, 23-27). అన్యజనులకు "సున్నతి" చేయుట 2187 బి.సి లో ప్రారంభమై మొదటి సంఘ కాలంలోనే సుమారు ఎ.డి 41 లోపు రద్దు చేయబడినది (అపొ కా.15:10, 23-29; గలతీ. 5:1-12; నిర్గమ.కా. 12:38; సంఖ్యా. కా. 11:1-35).

## చివరికి ఏమని నిర్ణయించారు? (1 థెస్సలో. 5:21):

మొదటి సారి వచ్చిన సమస్య ఏమిటంటే "యెరూషలేములో సున్నతి పొందని అన్యుల యొద్ధకు వెళ్లి ఎందుకు భోజనము చేసినారని కేఫా వారిని" తోటి సహోదరులైన ఇశ్రాయేలీయులు నిలదీశారు (అపో.కా. 11:1-18). అప్పుడు వారికి "కేఫా (పేతురు)" వారు అన్యులకు సున్నతి లేకుండానే అన్యులపై పరిశుద్ధాత్మని క్రుమ్మరించారని జరిగిందంతా చెప్పారు (అపో.కా. 11:15-18). అంతేతప్ప అన్యులకు అనగా కొర్నెలి ఇంటివారికి సున్నతి చేయించవలెనని బోధించలేదు, ఆజ్ఞాపించలేదు (అపో.కా. 11:15-18). రెండవసారి వచ్చిన సమస్యలో కూడా మొదట చెప్పిందే చెప్పారు (అపో.కా. 15:6-11) అంతేతప్ప అన్యులకు అనగా కొర్నెలి ఇంటివారికి సున్నతి చేయించవలెనని బోధించలేదు, ఆజ్ఞాపించలేదు (అపో.కా. 15:11). అంతేకాదు అన్యులు సున్నతి పొందాలని బోధించేవారికి మేము అధికారమివ్వలేదని పెక్కు మాటలతో "అన్యులు

సున్నతి పొందరాదని" స్థిరపరచారు (అపో.కా. 15:12-32 కె.జె.వి; 1 కొరింథీ. 7:18; గలతీ. 5:2, 11-12; 6:12-15; కొలొస్స. 2:11; పిలిప్పీ. 3:1-3 మొ.వి). కనుక "అన్యులు సున్నతి పొందాలని బోధించేవారంతా దురాత్మతో బోధించేవారని, సాతాను సేవకులని, దేవుని ఆత్మ లేని వారని ఋజువైనది (1 తిమోతి 4:1-2; 2 థెస్సలో. 2:8-12; 2 కొరింథీ. 11:4, 13-15; యూదా 19).

**ప్రజలకు నచ్చిన దయ్యము చేసే దుర్బోధలు (2 తిమోతి 4:1-4; 1 తిమోతి 4:1-2; యూదా 19):**

(1). అబ్రాహాము వారు సున్నతి పొందారని - కనుక అన్యులు సున్నతి పొందాలని అనుకొనుట - (గలతీ. 3:17, 29).

(2). మెస్సియా వారు “సున్నతి మాదిరి చూపించారని” - కనుక అన్యులు సున్నతి పొందాలని అనుకొనుట - (1 పేతురు 2:21).

(3). "సున్నతి మోయలేని కాడి కాదు" - కనుక అన్యులు సున్నతి పొందాలని అనుకొనుట - (అపో.కా. 15:10).

(4). సున్నతి పొందాలని అపో.కా. 15:19-20 లో లేదు - కనుక అన్యులు సున్నతి పొందాలని అనుకొనుట - (అపో.కా. 15:19-20).

(5). తీతు బలవంతం లేకుండా సున్నతి పొంది యున్నాడేమో - కనుక అన్యులు సున్నతి పొందాలని అనుకొనుట - (గలతీ. 2:1-3).

(6). ఇకమీదట (ఎ.డి 2136 నుండి - ప్రకటన 21:27) సున్నతి పొందని వాడు నీ లోపలి రాడు - కనుక అన్యులు సున్నతి పొందాలని అనుకొనుట - (యెషయా 50:1-6; 53:1-3).

(7). రిబ్కా వారు ఆభరణాలు ధరించారు కనుక - ఆభరణాలు ధరించవచ్చని అనుకొనుట (ఆదికాండము 24:22-30, 53 X 1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6).

(8). దోచుకొన్నవి చెవులకు, ముక్కుకు ధరించరాదు కాని సంపాదించుకొన్నవి - చెవులకు, ముక్కుకు ధరించవచ్చని అనుకొనుట - (ఆదికాండము 35:1-4).

(9). ధర్మ శాస్త్రం ప్రకారం - చెవులకు ముక్కుకు ధరించరాదు కానీ మెడలో, చేతులకు, కాళ్లకు, వ్రేళ్ళకు, నడుముకు - ఆభరణాలు ధరించవచ్చు - కనుక నేడు ఆభరణాలు ధరించవచ్చని అనుకొనుట - (ఆదికాండము 1:27; ని.కా. 21:1-6; ద్వి.కా. 14:1-2; 15:12-18; లే.కా. 19:27-28; యిర్మీయా 2:32 X 1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6).

(10). మందిరంలో పురుషులు ముసుగు లేక కిప్ప ధరించరాదు (1 కొరింథీ. 11:7) కానీ ఇశ్రాయేలీయులు ధరిస్తున్నారు - గనుక పురుషులు కిప్ప ధరించాలి (తీతు 1:10-16; 2 కొరింథీ. 2:17; 4:1-4). ఆభరణాలు ధరించరాదంటే మందిరానికి స్త్రీలు రారు అందువలన పైరూపాన్ని అనగా ఆభరణాలు ధరించుటను దేవుడు చూడడం అని బోధిస్తే పోలా (1 సమూయేలు 16:7; గలతీ. 2:6)?

(11). "యావే గ్రంధము" ప్రకారం అపవిత్రమైనవి తినరాదని బోధిస్తే (రోమా 2:26-29; 3:31; 11:13-22; యెషయా 66:17 = అపో.కా. 26:23; మత్తయి 5:20) మందిరానికి ఎవ్వరు రారు అందువలన అన్ని తినవచ్చని, ప్రార్థించి తినవచ్చని బోధిస్తే పోలా (రోమా 3:31; 14:1-14; 1 తిమోతి 1:3-11; 4:1-5)?

(12). బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరీకం, సమర్తి - విందు, చుట్లు, బొట్లు, తాళి, గాజులు, పట్టీలు, రాఖీ, హోళీ, క్రిస్మస్, ఈస్టర్, లెంట్, గుడ్ ఫ్రైడే, దీపావళి మొదలగు అన్యుల ఆచారాలను పాటించరాదంటే మందిరానికి ఎవ్వరు రారు అందువలన అదినములలో సువార్త బోధిచుట తప్పు కాదని బోధిస్తే పోలా (పిలిప్పీ. 1:15-18)? ఇలాంటి దుర్బోధలు ఎన్నో ఉన్నాయి.

(13). విశ్రాంతి దినము కు ముందు రోజున భోజనము సిద్ధపరచు కొనాలని ఇశ్రాయేలీయులకే ఆజ్ఞాపించబడినది - పైగా అప్పుడు మన్నా కురిపించారు కావున - ఇప్పుడు విశ్రాంతి దినము ను పాటిస్తున్నామా లేదా అనేదే ముక్క్యము అంతేగాని భోజము తిన్నామా అది నిన్న వండుకొనినదా నేడు వండుకొనినదా అని "యావే" వారు చూడరు - అని బోధిస్తే పోలా(2 పేతురు 3:15-17).

**నేడైనా ఆలోచించండి:** "దొంగోడికి - దోసుకొన్నంత" అన్నట్లు అబద్ధ బోధకులు కలిపి చెరిపి, ప్రజలకు నచ్చినట్లు బోధించి - దేవుని వాక్యాన్ని ఎలా బోధిస్తున్నారో "యావే" గ్రంధాన్ని చదివితే తెలుస్తోంది!

(1). అన్యులు సున్నతి పొందరాదు అని "పరిశుద్ధాత్మకు, మాకు తోచెను (అపో.కా. 15:28-29; 11:15-18;1 కొరింథీ. 7:18-24; గలతీ. 2:1-7; లూకా 10:16)" అని అపొస్తలులు అంటుంటే మీరు మాత్రం "అన్యులు సున్నతి పొందాలని బోధించుట" దురాత్మ మిమ్ము ను ప్రేరేపిస్తే చేసే బోధ కాదా? చదవండి 1 తిమోతి 4:1-2; 2 తిమోతి 2:26, 3:7; అపో.కా. 15:14, 23-29 కె.జె.వి లో చదవండి".

(2). అపొస్తలుల బోధ ప్రకారం 12 గోత్రాలవారు మాత్రమే "సున్నతి" పొందాలని (అపొస్తలుల కార్యములు 16:1-4; రోమా 2:26-29; 3:1, 31; గలతీ. 5:3, 11; 1 కొరింథీ. 7:18) వ్రాయబడితే ఆలా కాదని "అన్యులు కూడా సున్నతి పొందాలని బోధించే మీరు అపొస్తలుల బోధకు అవిధేయులు కారా? వదరుబోతులు కారా? మోసపుచ్చువారు కారా? కుటుంబాలను పాడు చేసేవారు మీరు కారా (తీతు 1:10-16; పిలిప్పీ. 3:1-3)?

(3). "హృదయ సున్నతి" ఇశ్రాయేలీయులు పొందాలి, అన్యులూ పొందాలి, అలాంటి వారే దేవుని కుమారులు (ద్వి. కా. 10:16; 30:1-6; యిర్మీయా 4:4; రోమా 2:29; 8:5-17). "అబ్రహం వారు, మెస్సియా వారు, శిష్యులు - "సున్నతి" పొందారని సున్నతి పొందాలని - బోధించుట అవివేకం, పశుప్రాయం (యూదా 10; 2 పేతురు 2:12)". యెషయా 52:1-4 లోని "సున్నతి" మెస్సియా వారి రాజ్యానికి అర్హులైన వారు పొందిన "హృదయ సున్నతి"ని చూచించుచున్నది (యోవేలు 3:17-21; రోమా 2:26-29; ప్రకటన 21:27) యెషయా 52:1-2 చూపించి సున్నతి పొందాలని బోధించే మీరు ఆత్మ లేనివారు కాదా (యూదా 19)?

(4). అన్యుడు సున్నతి - పొందవలదని వ్రాయబడినా అలాకాదని బోధించే మీరు అపొస్తలుల ద్వారా శపించబడినవారు కాదా (1 కొరింథీ. 7:18 = గలతీ. 1:6-10)? కిప్ప ధరించరాదని వ్రాయబడినా (1 కొరింథీ. 11:7) - "కిప్ప" ధరించే మీరు సున్నతి పోగొట్టుకొనినవారు కాదా (1 కొరింథీ. 7:18)? బ్లూ ఫ్రింజ్ కు (నీలి సూత్రం) బదులు తెలుపు, ధూమ్రవర్ణము, నీలిరంగు దారములు అల్లిన ఫ్రింజ్ ధరించే మీరు సున్నతి పోగొట్టుకొనినవారు కాదా (1 కొరింథీ. 7:18)? మలము తినే నాటు కోళ్లను, ఫారం కోళ్లను వాటి గ్రుడ్లను తినే మీరు సున్నతి పోగొట్టుకొనినవారు కాదా (1 కొరింథీ. 7:18)?

ఆభరణాలు ధరించే మీరు - సున్నతి పోగొట్టుకొనినవారు కాదా (1 కొరింథీ. 7:18)? తప్పుడు తారీఖులందు నెల ప్రారంభ దినాలను, పస్కా మొదలగు పండుగలను పాటించు మీరు సున్నతి పోగొట్టుకొనినవారు కాదా (1 కొరింథీ. 7:18)? బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి, చుట్లు, తాళి, పట్టీలు, పుట్టువెంట్రుకలు కత్తిరించుట, అన్న ప్రాసన మొదలగు అన్యుల ఆచారాలను పాటించే మీరు సున్నతి పోగొట్టుకొనినవారు కాదా (1 కొరింథీ. 7:18)? క్రిస్టియన్ సర్టిఫికెట్ లేని మీరు - మిమ్ము ను మీరు మోసపుచ్చుకొనువారు కాదా (మత్తయి 10:32-33; 2 తిమోతి 2:12-13; 1 పేతురు 4:16-18)? సమస్తాన్ని పరిశీలించి సర్వసత్యాన్ని వెంబడించని మీరు వేషధారులు, ద్విమనస్కులు కాదా (1 థెస్సలో. 5:21; యాకోబు 4:1-10)?

(5). సున్నతి వలన (అన్యులకు) ప్రయోజనం "సున్న" అని వ్రాయబడినా (గలతీ. 5:2; 6:12-16), అన్యులకు సున్నతి - ఒక దాస్యపు కాడి అని వ్రాయబడినా (గలతీ. 5:1; 2:4 = అపో.కా. 15:10), సున్నతి పొందాలని బోధించేవారు - కలవర పెట్టేవారని వ్రాయబడినా (అపో.కా. 15:24 కె.జె.వి; గలతీ. 5:10), సున్నతి - పొందాలని బోధించేవారు కృపలోనుండి తొలగిపోయినవారని, మెస్సియా నుండి వేరు చేయబడినారని, పులిసిపోయారని వ్రాయబడినా (గలతీ. 5:1-11), దుష్టులని, కుక్కలని వ్రాయబడినా (పిలిప్పీ. 3:1-3), కపట సహోదరుల బోదని వ్రాయబడినా (గలతీ. 2:1-6) చీకు, చింత లేని మీరు - సాతాను సేవకులు కాదా (2 కొరింథీ. 11:4, 13-15; 1 తిమోతి 4:1-2; 2 థెస్సలో. 2:8-12)? ఆలోచించండి ఒక్కసారి!

(6). అపొస్తలుల బోధ ప్రకారం నడువని వారు ఎంతటివారైనా - శాపగ్రస్తులే (గలతీ. 1:6-10; లూకా 10:16). సున్నతి వద్దని ముందే చెప్పినా (అపో.కా. 11:1-18; 15:1-11) మళ్ళీ అపో.కా. 15:17-21 లో సున్నతి గురించి వ్రాయబడలేదని తలంచుట - పశుప్రాయం కాదా (2 తిమోతి 2:1-7; కొలొస్స. 1:9-12; లూకా 10:16; ప్రకటన 3:5)? మీరు అపొస్తలుల కంటే గొప్పవారా (లూకా 10:16; 19:27; యోహాను 20:23; యెషయా 8:20; 1 కొరింథీ. 4:1; 2 తిమోతి 4:13-17)? మీకు 1 కొరింథీ. 7:18; గలతీ. 6:12-15; 5:11; అపో.కా. 15:24 కె.జె.వి మొ.వి చదివారా?

ఆనాడు ఆత్మ సంభందమైన సున్నతి లేకుంటే నిత్యజీవమునకు యోగ్యులుకారు (సంఖ్యాకాండము 14:24-38 కెజెవి), అలాగే ఈనాడు ఆత్మ సంభందమైన సున్నతి లేకుంటే నిత్యజీవమునకు యోగ్యులుకారు (రోమా 8:9-17; యోహాను 16:8-11). "ఆత్మ సంభందమైన సున్నతి" లేని వారిని జగత్తు పునాదికి ముందు “యావె” వారు తన నిత్య రాజ్యమునునకు ఏర్పర్చు కొనలేదు" (రోమా 8:5-17; ఏపిసీయులకు 1:1-14). దేవునికి ఒక ప్రణాళిక ఉందని మీకు తెల్సా (ఎఫెసీ. 1:1-14)? అప్రణాళికలో ఉన్న నీతిమంతుల పేర్లు మాత్రమే జీవగ్రంధంలో వ్రాయబడినవి (అపో.కా. 10:34-36), పేర్లుగలవారు సంపూర్ణముగా నడవకపోతే వారి పేరు కొట్టివేయ బడుతుంది (ని.కా. 32:32; ద్వి.కా. 29:20; రోమా 9:3 = ప్రకటన 3:5). మీ పేరు జీవగ్రంధంలో ఉన్నదనుటకు కనీస రుజువులేవీ (గలతీ. 2:14; జెకర్యా 8:23; 1 థెస్సలొ.2:14)?

నీతిని వెదకని మీరు, లేఖనాలను పరిశీలించని మీరు, సమస్తాన్ని పరిశీలించని మీరు, ఇశ్రాయేలు వలె నడవని మీరు - దేవుని ఇశ్రాయేలా (ఏర్పరచబడిన 12 గోత్రాలలోని వారు+ అన్యులు = యిర్మియా 31:31-33; అపో.కా. 15:14-29; 17:10-12; గలతీ. 2:14; 6:15-16; మత్తయి 6:30-33; 1 థెస్సలో. 5:21)? కనుక అన్యులు "సున్నతి" పొందాలను బోధ పరిసయ్యుల తెగలోని కపట సహోదరుల నుండి పుట్టిన దుర్బోధ – అపొ.కా.15:1-5, 24; గలతీ. 2:1-5; 1 యోహాను 2:19). ఎప్పుడైనా "సున్నతి చేయించుకొనిన అన్యులు" మారుమనస్సు పొంది అనగా "సున్నతి చేయించుకొనుట తప్పు అని గ్రహించితే" పాపము క్షమించ బడుతుందేమో (1 యోహాను 5:16-17; 2 తిమోతి 1:15; 2:14-26; తీతు 1:10-16; 1 పేతురు 4:18 హెబ్రీ. 6:1-8; 12:14-17; 10:26-31; 5:7-10; యాకోబు 2:1-11)!

## అపొస్తలుల బోధకు వ్యతిరేకంగా అన్యులు సున్నతి పొందాలని బోధిస్తే, సున్నతి చేయిస్తే:

(01). శపించబడతారు – గలతీ. 1:1-10; 2:1-4; 1 కొరింథీ.16:22; 11:20; రోమా 9:3; 2 కొరింథీ. 12:3.
(02). కృపలోనుండి తొలగిపోయినారు -గలతీయులకు 5:1-4, 5:7-11; 1 తిమోతి 1:18-20; 5:15.
(03). ఏమీ ప్రయోజనం లేదు (నిత్యజీవం లేదు) – గలతీ. 5:2, 8; 2 తిమోతి 2:16-26; అపొ. కా. 15:10-11.
(04). దాసులు/చెరలోకి పోయినారు – గలతీ. 2:1-10; 4:21-31; 5:1; అపో.కా. 15:10; 2 తిమోతి 2:14-26.
(05). రహస్యముగా/అనధికారంగా బోధించే బోధ చేస్తున్నారు – గలతీ. 1:6-10; 2:1-5; తీతు 1:10-16.
(06). మోసపరచే బోధ చేస్తున్నారు - తీతు 1:10-16; 2 కొరింథీ. 2:17;1 థెస్సలొ. 2:1-14; 2 కొరింథీ. 4:2-6.

(07). మరియొక పునాది (2 కొరింథీ. 11:4, 13-15) వేస్తున్నారు - రోమా 15:20-21; 1 కొరింథీ. 3:11-18.
(08). పరిసయ్యుల బోధ (అబద్ధ అపొస్తలుల బోధ) – అపొ.కా. 15:1-5; మత్తయి 16:5-12; 15:6-14; 23:23-39.
(09). కపట సహోదరుల బోధ - గలతీయులకు 2:1-5; 5:12; 11:26; 2 కొరింథీ. 11:26 ;1 యోహాను 2:19.
(10). కుక్కలు, దుష్టుల బోధ - పిలిప్పీయులకు 3:1-3; ప్రకటన 22:15; 2 కొరింథీ. 11:4, 13-15
(11). అవిధేయులు, వదరబోతులు,మోసపుచ్చు వారి బోధ - తీతు 1:10-16;1 తిమోతి 1:3-7.
(12). సాతాను సేవకులు/సాతాను సంఘాలు వారి బోధ - 2 కొరింథీ. 11:4,13-15; ప్రకటన 2:9; 3:9.
(13). పందుల మందల, పందుల కాపరుల బోధ - లూకా 15:11-32; 2 పేతురు 2:22; కీర్తనలు 80:13.
(14). అన్యులు సున్నతి పొందాలనే వారు ఇక కాస్త తగ్గితే మంచిది - గలతీ. 5:1-15; పిలిప్పీ. 3:1-19.

**గమనిక:** అపొస్తలుల బోధను పాటించని ఎంత గొప్ప రబ్బిలైనా, ఎంత గొప్ప బోధకులైనా శాపగ్రస్తులని గ్రహించండి (గలతీ. 1:6-10). లెక్కలు రాకపోయినా నటిస్తూ 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం (లే.కా. 25:8-9) కాకుండా పండుగలను లెక్కించువారు, తోటి సహోదరునికి బయలుపర్చబడిన దానిని (49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ను) అంగీకరించనివారు (లే.కా. 25:8-9 = 1 కొరింథీ. 2:7-15; 14:26-30; ఫిలిప్పి. 3:12-16) క్రొవ్వినవారని, గర్విష్ఠులని, యావె వారి ఆజ్ఞలను అసహ్యించుకొను వారని గ్రహించండి, దొంగ

బోధకులని, సర్పాలని, సర్పసంతానమని (మత్తయి 23:23-33-39) గుర్తించండి ((లూకా 19:27 = లే.కా. 26:14-15, 43-44; ద్వి.కా. 31:20; 32:15; నెహెమ్యా 9:25-26; యిర్మియా 5:30-31; హోషేయా 13:4-7; మత్తయి 7:20-23; అపో.కా. 15:24; 1 యోహాను 2:19; ప్రకటన 2:1-2; పిలిప్పీ. 3:1-2; రోమా 16:17-18; 2 పేతురు 3:15-17). అపొస్తలుల బోధను బోధించకుండా (1 తిమోతి 6:1-10) స్వదేశంలో, విదేశంలో బోధించినా వారు చేసింది సాతాను సేవ, వారు కట్టిన సంఘాలు సాతాను సంఘాలు (ప్రకటన 2:9; :9; 2 కొరింథీ. 11:4, 13-15). "అన్యులకు సున్నతి చేయాలను బోధ కపట సహోదరుల ద్వారా సాతాను ప్రవేశపెట్టిన బోధ" - (గలతీ. 2:1-5). అన్యులకు సున్నతి చేయకూడదను బోధ - అపొస్తలులచే ఆమోదించబడిన బోధ (గలతీయులకు 2:1-2; 7-10; అపొస్తలుల కార్యములు 15:14-29; 16:14; 1 యోహాను 2:19, 27). అపొస్తలుల బోధను ధిక్కరించిన వారు శపించబడినవారు అనగా పాపక్షమాపణ లేనివారు (గలతీయులకు 1:6-10; 5:8-9; 1 యోహాను 4:1-6; 2 యోహాను 9-10; 2 తిమోతి 2:14-26; 3:1-9; హెబ్రీ. 10:26-31; 12:15-17; 6:4-12; ఎఫెసీ. 1:1-14; అపొ.కా. 15:11-29). సున్నతి పొందినా, పొందకపోయినా ఏమీ లేదు అనేవి **అభ్యంతర బండలు** (యెషయా 6:21; గలతీయులకు 5:6; 6:15-16; 1 కొరింథీ. 7:18-19; రోమా 2:1-29; 3:1-31; 4:1-25; కొలొస్స. 3:11; యెహే. 3:20; 14:1-11; యెషయా 52:1; ప్రకటన 21:27; లూకా 20:18).

**ప్రశ్న:** అపొస్తలులు స్థిరపర్చని ఏ బోధైనా చెల్లుతుందా?
**జవాబు:** చెల్లదు, చదవండి ఎఫెసీ. 2:20; 2 తిమోతి 2:19; అపో.కా. 10:41; 15:14-24 KJV; 1 యోహాను 2:19; 1 థెస్సలో. 2:1-5, 14; గలతీ. 1:6-10; 2:1-2; 14; 1 కొరింథీ. 3:11; 4:1; 14:26-41; 2 కొరింథీ. 12:18; 13:8.

## అభ్యంతర బండలను/రెండంచుల వాక్యాలను చూద్దాం (యిర్మియా 6:21; యెహేజ్కేల్ 3:20-21):

(1a). పండ్లు గల మంచి, చెడ్డల వృక్షమును నాటింది - "యావె" వారు (ఆదికాండము 2:9).
(1a). ఆ పండ్లు తిన వద్దని ఆజ్ఞాపించింది - "యావె" వారు (ఆదికాండము 2:17; ప్రకటన 1:16).
(2a). 400 సంవత్సరములు - ఆదికాండము 15:13-14; అపో.కా. 7:6.
(2b). 430 సంవత్సరములు గడచిన తర్వాత - నిర్గమకాండము 12:40-41; గలతీ. 3:17.
(3a). జన సంఖ్య చేయాలని దావీదు వారిని సాతాను పేరేపించెను - 1 దిన.వృ. 21:1.
(3b). జన సంఖ్య చేయాలనీ దావీదు వారే చెప్పారు - 2 సమూయేలు 24:1-2, 10.

(4a). అబియాము 3 సంవత్సరములు పాలించెను - 1 రాజులు 15:1-2. www.yhwhcalendar49.com.
(4b). అబియాము 40 సంవత్సరములు పాలించెను - 2 ది.వృ. 13:1-2, 13-22. www.yhwhcalendar49.com లో Jewish History లో 84వ పేజీలో చూడండి.
(5a). ఆసా 41 సంవత్సరములు పాలించెను - 1 రాజులు 15:9-10.
(5b). ఆసా 56 సంవత్సరములు పాలించెను - www.yhwhcalendar49.com లో Jewish History లో 86వ పేజీలో చూడండి.
(6a). అమజ్యా 29 సంవత్సరములు పాలించెను - 2 రాజులు 14:1-2.
(6b). అమజ్యా 40 సంవత్సరములు పాలించెను - www.yhwhcalendar49.com లో Jewish History లో 89వ పేజీలో చూడండి.

(7a). వెండి, పొట్టేలు కొమ్ము బూరలు ఊదుడి - సంఖ్యాకాండము 10:1-10.
(7b). పొట్టేలు కొమ్ము ఊదుడి - కీర్తనలు 81:1-5; ప్రకటన 1:16.
(8a). 7వ సంవత్సరమున = 49వ మత సంవత్సరమున - ని.కా. 21:1-6 = 49వ యామ్ కిప్పుర్నాడు.
(8b). 7వ సంవత్సరమున = ప్రతి 7 వ మత సంవత్సరంన = భూవిశ్రాంతి సం.ము న (ని.కా. 23:10-11).
(8c). 7 సంవత్సరములు తీరినతర్వాత = 49వ యామ్ కిప్పుర్నాడు (యిర్మియా 34:8-17).
(8d). ప్రతి 7వ సంవత్సరాంతమున = 49వ యామ్ కిప్పుర్నాడు (ద్వి.కా. 31:9-10).
(8e). 7వ నెల 10వ నాడు = 49వ యామ్ కిప్పుర్నాడు (లే.కా. 25:9-16).
(8f). 50వ సంవత్సరమును = 50వ సివిల్ సం.ము = 49వ యామ్ కిప్పుర్నాడు (లే.కా. 25:8-55).

(9a). సాక్ష్యపు గుడారము = అపో.కా. 7:44; ని.కా. 29:42 = ప్రత్యక్ష గుడారము(ని.కా. 30:18-20; 40:32).
(9b). డేరా లోను గుడారంలోను నివసించి సంచరించితిని - 2 సమూయేలు 7:6.-7.
(9c). దావీదు గుడారము = అపో.కా. 15:17 = ఆమోసు 9:11-12; యెషయా 16:5.
(10a). ధర్మ శాస్త్రము కొట్టి వేయబడినది - (ఎఫెసీ. 2:14; కొలొస్స. 2:11-16).
(10b). ధర్మ శాస్త్రమును స్థిరపరుచు చున్నాము - (రోమా 3:31; గలతీ. 2:14; 5:1-3; రోమా 3:20).
(10c). ధర్మశాస్త్రం ప్రకారం నడచువారు నీతిమంతులు - రోమా 2:13, 25; 3:21; 1 తిమోతి 1:3-11; గలతీ. 5:3.
(10d). ధర్మశాస్త్రం ఆత్మ సంభందమైనది - రోమా 7:14, 22, పరిశుద్ధమైనది - రోమా 7:12.
(10e). ధర్మశాస్త్రం వలన నీతిమంతులు కారు (గలతీ. 5:4; 2:15-16, 21; రోమా 3:20).

(11a). 3 దినములైన తర్వాత లేచును - మార్కు 8:31.
(11b). 3 రాత్రులు, 3 పగళ్లు అయిన తర్వాత లేచును - మత్తయి 12:38-40. www.apostolicfoundation.com, www.yhwhcalendar49.com లో చూడండి.
(12a). అన్యులు సున్నతి పొందరాదు - అపో.కా. 15:1-24.
(12b). అన్యులు సున్నతి పొందాలి - ఆ.కా. 17:1-27; యెషయా 52:1-2 ; ప్రకటన 1:16.
(13a). "యావె" వారు "మెస్సియా" గా జన్మించారు (1 తిమోతి 3:16 = 1 కొరింథీ. 8:6; యోహాను 20:27-29).
(13b). "యావె" వారికి "మెస్సియా" వారు "కుమారుడు" (యోహాను 3:16; 17:1-3; ని.కా. 23:20-33).
(14a). "సత్యాన్ని" నమ్మకపోతే " - "అసత్యాన్ని" నమ్మునట్లు యావె" వారు చేస్తారు (యెషయా 6:9-13 = యోహాను 8:37-47; 2 థెస్సలో. 2:9-14; 3:14-17; రోమా 2:8-9; 1 రాజులు 22:22; యెహెజ్కేల్ 14:1-9).
(14b). "యావె" వారు నీతిమంతులను "పరిశుద్ధాత్మ" ద్వారా ఒప్పింపజేస్తారు (యోహాను 3:19-21; 1 యోహాను 2:29; 3:7-10; యెషయా 33:15; ద్వి.కా. 6:25; 2 తిమోతి 2:15).

ఇవి కొన్ని మాత్రమే. కావున "పరిశుద్ధాత్మ" గలవారే సత్యాన్ని గ్రహించగలరు - ఎఫెసీ. 5:1-13; ప్రకటన 1:16.

**గమనిక:** ఆర్.సి.ఎం, లూథరన్, బైబిల్ మిషన్, బ్రెథ్రెన్ మిషన్, జెహోవా విట్నెస్, జి.డి.ఎం, సి.ఎస్.ఐ, బాప్టిస్టు మిషన్, రకరకాలైన పెంతేకొస్తు, భక్త సింగ్, ఫెలోషిప్, మన్నా చర్చ్, సి.ఓ.జి, సి.ఓ.సి, ఎల్.ఈ.ఎఫ్, హోసన్నా మందిర్, కల్వరి టెంపుల్, అపోస్తోలిక్ చర్చ్, ఎస్.డి.ఏ, ఆయా రకాలైన యావె సమాజాలు ("యావె, యాషువ, మెస్సియా అను పరిశుద్ధనామములు పలుకువారు"), మొదలగు సంఘాలు లేఖనాలను పరిశీలించి మేలైన దానిని వెంబడించుటలేదు (1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12). కావున వీరిని పరిశుద్ధాత్మ ఏనాడో విడచి పోయింది, భ్రమపరుచు ఆత్మ లేక తప్పు బోధను నమ్మే ఆత్మ లేక దాస్యపు ఆత్మ (రోమా 8:15; 2 పేతురు 2:19; గలతీ. 4:21-31; 4:4; 5:1; 2 థెస్సలో. 2:10-12; 1యోహాను 4:1-6; 1 తిమోతి 4:1-2; రోమా 8:15) ఈనాటి దేవుని సేవకులను, విశ్వాసులను నడిపించుచున్నది.

ఉదాహరణకు: "యావె సమాజములలో" తోటి సహోదరునికి ఏదైనా "యావె"వారు బయలుపరచితే "దానిని ఎవ్వరు అంగీకరించరు". అందుకే పరిశుద్ధనామములు పలికే సమాజాలను కూడా "సాతాను సమాజాలు (యోహాను 8:37-47; 10:26-27)" అంటున్నాము. చదవండి 1 కొరింథీ. 11:16; 14:26-33; పిలిప్పీ. 3:12-17; లూకా 8:17. ఈనాడు "యావె సమాజములలో" రకరకాలైన తప్పుడు బోధలున్నాయి. "యావె సమాజములలో" చాల సమాజాలు తప్పుడు తారీఖులలో పండుగలు చేస్తున్నారు. వీరు క్రైస్తవులు చేసే జనవరి - 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్ తప్పంటారు. నిజమే మరి వీరు పాటించే నెల ప్రారంభ దినము, పస్కా, ఖాగ్ హమత్సడోత్,షావోత్, యామ్ తెరువ, యామ్ కిప్పుర్, సుక్కోత్, దశమ భాగములిచ్చే సంవత్సరం, భూవిశ్రాంతి సంవత్సరం, జూబిలీ సంవత్సరం, అధికమాసం తప్పు చేస్తున్నారు (మత్తయి 7:1-5; 1 యోహాను 3:15; 2:9-11; 3:1-10).

సౌలు వారు "పరిశుద్ధాత్మ" ను దుఃఖపరిచారు అందుకే వెళ్ళిపోయింది. వేంటనే దురాత్మ వచ్చింది (1 సమూయేలు 16:14; 28:16; న్యా.ప. 16:20;1 తిమోతి 4:1-2; ఎఫెసీ. 5:1-13; 1 థెస్సలో. 5:19). మీలో పరిశుద్ధాత్మ ఉంటే "బయలు పరచబడిన వాటిని ఎందుకు అంగీకరించుట లేదు (1 కొరింథీ. 11:16; 14:26-40; పిలిప్పీ. 3:12-17)? బైబిల్ అని ఎక్కడ వ్రాయబడి ఉంది? యెషయా 34:16 ప్రకారం "యావె గ్రంధం" అని ఎందుకు మీరు పిలుచుటలేదు? మీలో ఉన్నది "భ్రమపరుచు ఆత్మ (మత్తయి 13:9-16; 1 యోహాను 4:1-6; 1

తిమోతి 4:1-2; 2 థెస్సలో. 2:10-12)" గనుకనే జనవరి నెల మొదటి నెలని, 12వ నెల డిసెంబర్ నెలని" ఒప్పుకొంటున్నారు? మీలో ఉన్నది "పరిశుద్ధాత్మ" గనుకనే మొదటి నెల "ఆబీబు" నెలని (ని.కా. 13:1-4; 12:1-2), 12వ నెలని "ఆదారు (ఎస్తేర్ 3:7)" ఒప్పింప చేస్తాది (యోహాను 16:1-14; రోమా 8:9-17).

మీలో పరిశుద్ధాత్మ ఉంటే దొంగ అపొస్తలులును మీరెందుకు గుర్తించలేక పోవుచున్నారు (ప్రకటన 2:1-3)? **“**అన్యులు సున్నతి” పొందాలనే దొక్కటేనా దుర్బోధ, ఇంకేమీ దుర్బోధలు లేవా? అపొస్తలుల కాలంలో "అన్యులు సున్నతి” పొందాలనే దొక్కటే - దుర్బోధ కాదు (గలతీయులకు 2:1-5; 5:1-13; 6:1-16) కొన్ని **దుర్బోధలు** ఉన్నాయి అవేమిటనగా "పునరుద్ధానం లేదు, దేవుని ఆత్మ లేదు, దేవుని దూతలు లేవు - అనే దుర్బోధలు" ఉన్నాయి (అపొ. కా. 20:29-31; 23:8-9; 2 తిమోతి 2:17-18; 1 కొరింథీయులకు 15:12-19). "మెస్సీయా" వారున్నప్పుడు కూడా ఈ దుర్బోధను సద్దూకయ్యులు బోధించారు (2 కొరింథీయులకు 11:4, 13-15; అపొ.కా.23:8-92 = మత్తయి 22:23). ఇప్పుడు ప్రతీ సంఘానికి ఒక సొంత బోధ అనగా **దుర్బోధ** ఉంది (2 తిమోతి 4:1-5; 2 కొరింథీ. 2:17; 1 థెస్సలో. 2:1-14). ఉదాహరణకు

(1). ఆభరణాలు ధరించ వచ్చా?
**లేఖనాలు :** "యావె" వారు తన పోలికలో "ఆదాము, హవ్వ" లను చేశారు (ఆదికాండము 1:26-27). దీనినిబట్టి "యావె" వారి చెవులకు, ముక్కుకు చిల్లులు లేవని ఋజువైనది (ఆ.కా. 1:27). అంటే దానర్ధం "ఆదాము, హవ్వ" యొక్క ముక్కు, చెవులకు "యావె" వారు చిల్లులు పెట్టలేదని స్పష్టముగా ఋజువైనది (ద్వి.కా. 15:12-18; ని.కా. 21:1-6). అందుకే ఈనాటికి మగ, ఆడ పిల్లలు ఆదాము హవ్వలు రూపంలో అనగా ముక్కు, చెవులకు చిల్లులు లేకుండా పుట్టుచున్నారు అనగా "యావె" వారి పోలికలో ముక్కుకు, చెవులకు చిల్లులు లేకుండా పుట్టుచున్నారు. ఆడపిల్లలు ముక్కుకు, చెవులకు చిల్లులతో జన్మిస్తే, ఆడవారికి చిన్నతనము నుండి - ఆభరణాలు పెట్టుకొనే హక్కును సృష్టికర్త - "యావె" వారు ఇచ్చినట్లు నిర్ధారించవచ్చును. మగ పిల్లలు, ఆడపిల్లలు ముక్కుకు, చెవులకు చిల్లులతో జన్మించుట లేనందున మగ వారు, ఆడ వారు ముక్కుకు, చెవులకు చిల్లులు పెట్టుకున్నా, ఆభరణాలు ధరించినా (1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6; 1 కొరింథీ. 4:6 = రోమా 3:31; ద్వి.కా. 15:12-18) శాపగ్రస్తులని (గలతి. 1:6-10), "దేవుని రాజ్యముకు" వారసులు కారని, అలాంటి వారిని యావె" వారు తన రాజ్యానికి హక్కుదారులుగా జగత్తు పునాది ముందు ఎన్నుకోలేదని స్పష్టముగా నిర్ధారించవచ్చును (ఎఫెసీ. 1:1-13; అపో.కా. 10:34-36; 14:22). కావున స్త్రీలేమి, పురుషులేమి చెవులకు, ముక్కుకు ఆభరణాలు ధరించుట అన్యుల ఆచారమని ఋజువైనది (ని.కా. 32:1-3; యెహెజ్కేల్ 23:1-49).

అందుకే ఇశ్రాయేలీయులు ఐగుప్తీయులవలె చెవులకు, ముక్కుకు ఆభరణాలు ధరించారు. "యావె" వారు ఆభరణాలను పెట్టుకోమన్నారని ని.కా. 3:22ను చూపించుట సాతాను చేయు పని (2 కొరింథీ. 2:11). సాతానుకు ఉపయోగపడే వాక్యాలున్నాయి అవి మత్తయి 4:6; మార్కు 16:9; 1 తిమోతి 4:4; రోమా 14:14;17-21; ప్రకటన 1:16 మొ.వి. హిందూ సంప్రదాయం ప్రకారం "తాళి" అని క్రైస్తవులను మోసగించుట లేదా? నిత్య దాసులగుటకు ఇష్టపడువారికి అనగా సుమారు 25 లేక 35 సంవత్సరముల వారికి యజమానుడు దాసునికి లేక దాసికి ఒక్క చెవికి మాత్రమే కదురు లేక దబ్బనం తో తలుపులోనికి దిగునట్లు ఒక్క చెవికి చిల్లు పెట్టాలి (ద్వి.కా. 15:12-18; ని.కా. 21:1-6). ఆ చిల్లు గల చెవికి ఏవిధమైన ఆభరణం పెట్టరాదు.

కనుక "ధర్మ శాస్త్రం" ప్రకారం చెవులు, ముక్కు కుట్టించరాదని ఋజువైనది (లే.కా. 18:1-6; ని.కా. 33:1-6; ద్వి.కా. 14:1-2). ఇశ్రాయేలీయులు ఈజిప్ట్ దేశంలో ఉండగా వారి ఆచారాల ప్రకారం చెవులు, ముక్కు కుట్టించడం, ఆభరణాలు ధరించడం చేసారు (ని.కా. 32:1-3; యెహెజ్కేల్ 22,23 అధ్యయాలు). "............ వెండి నగలను, బంగారు నగలను వస్త్రములను అడిగి తీసుకొని మీరు వాటిని మీ కుమారులకు, మీ కుమార్తెలకు ధరింపచేసి ....." ని.కా. 3:22 అనేది అభ్యంతర బండ (యిర్మియా 6:21; యెహెజ్కేల్ 3:20; 14:1-14; యెషయా 8:14). "............ వెండి నగలను, బంగారు నగలను అడిగి తీసుకొనుడని ప్రజలతో చెప్పుము" (ని.కా. 11:1-2), ఇది జీవ వాక్యం అనగా సర్వ సత్యం. “ని.కా. 11:1-2” ను” ని.కా. 3:22” తో పోల్చితే తేడా ఏమిటో తెలుస్తుంది.

మరణ కరమైన వాక్యం సాతాను చూపిస్తాడు (మత్తయి 4:6-7). జీవ వాక్యంను దేవుని ఆత్మ చుపిస్తాది (యోహాను 16:1-14). ఎలాంటి వాక్యం కావాలో కోరుకొండి (ద్వి.కా. 30:19-20). "అడిగి తీసుకొనుట వేరు - పిల్లలకు ధరింప జేయుట వేరు". నరకానికి పోయేవారు ని.కా 3:22 ను తీసుకొని "ఆభరణములను" ధరిస్తున్నారు. పరలోకానికి పోయేవారు ని.కా. 11:1-2ను తీసుకొని ఆభరణాలను ఆస్తి గా దాచు కొంటున్నారు (ద్వి.కా. 8:13-20). కొంచెం ఆభరణాలు ధరించ వచ్చు అనే బోధ సాతాను బోధ (2 కొరింథీ. 2:11; 11:4, 13-15; 12:18; 13:8). కనుక ఎంతో నీతి, పరిశుద్ధత ఉన్న, క్రిస్టియన్ సర్టిఫికెట్ ఉన్న ఆభరణాలు ధరించినా, ఎక్కువ ఖరీదు వస్త్రాలు ధరించినా, సొంత భర్తకు లోబడి జీవించక పోయిన, మార్కు 7:21-23 లోని దుర్గుణాలున్న, 1కొరింథీ. 5:11-13; 6:7-11; గలతీ. 5:19-21; 1 పేతురు 4:1-4 లోని దుర్గుణాలున్న దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోలేరు.

